క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన టీజీజేఎల్ఏ సభ్యులు



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

నేరడిగొండ: తెలంగాణ గజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజేఎల్ఏ) సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి మంగళవారం ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చట్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయించడంతోపాటు మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. ప్రతి కళాశాలకు ప్రహరీ నిర్మించాలన్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ కొండ గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చొక్కాల రాజేందర్, రాష్ట్ర కౌన్సిలర్ తాళ్ల నర్సయ్య, జిల్లా నాయకులు గున్ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



ఎంపీవోను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్

ఇచ్చోడ: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీవో సాయిప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని ముఖరా(బి) గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ అడవ్ మారుతి, పంచాయతీ కార్యదర్శి దీపాక్ ఆయన్ను సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ శివాజీ, గ్రామస్తులు దేవురావు, సలీం ఉన్నారు.

జెడ్పీ చైర్మన్‌ను కలిసిన గాదిగూడ నాయకులు



కైలాస్‌నగర్: ఇటీవల బీజేపీలో చేరిన జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్‌ను గాదిగూడ మండల బీజేపీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్పీ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఈ సందర్భంగా వారికి ఆయన సూచించారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రితో విద్యార్థులు ఉపాధ్యాయులు

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, భీంపూర్ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. తాంసి మండలంలోని కప్పర్ల పాఠశాల ఉపాధ్యాయుడు విలాస్‌గౌడ్, తలమడుగు పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణకుమారి తమవంతుగా వీటిని అందజేశారు. 200 మంది విద్యార్థులకు పరీక్షప్యాడ్, పెన్నులు, పెన్సిల్, తదితర సామగ్రిని అందించారు. హెచ్ఎంలు మహేశ్, శిల్ప, ఉపాధ్యాయుడు శంకర్ సిబ్బంది ఉన్నారు.

కమిటీ ఎన్నిక

ఇచ్చోడ: మండల కేంద్రంలో పీడీఎస్‌యూ బోథ్, ఇచ్చోడ ఏరియా కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మడావి నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా పెందుర్ గిరిజ, ఉపాధ్యక్షులుగా మెస్రం మహేశ్, శంకర్, కోశాధికారిగా కోట్నక్ జంగుబాయి, సహాయ కార్యదర్శులుగా మెస్రం శ్రీలత, కనక సురజ్ కమిటీ సభ్యులుగా ఆకాశ్, రాహుల్, నిఖిల్ ఎన్నికయ్యారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా జిల్లా కమిటీ సభ్యుడు మడావి గణేశ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు.

పీఆర్టీయూ మండల బాధ్యుడి సస్పెన్షన్

ఆదిలాబాద్‌టౌన్: సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున తలమడుగు మండల ప్రధాన కార్యదర్శి పదవి నుంచి నర్రా నవీన్ యాదవ్‌ను సస్పెండ్ చేసినట్లు పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.సత్యనారాయణగౌడ్, కుడాల రవీందర్ ప్రకటనలో తెలిపారు. ఆయన సంఘం ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

చదువుల్లో సత్తా.. క్రీడల్లో ప్రతిభ

- సత్తాచాటుతున్న జామ్‌డా సైన్స్ మోడల్ ఆశ్రమ విద్యార్థినులు
- జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణింపు



విద్యార్థినులతో హెచ్ఎం చౌహాన్ నెహ్రూ, పీడీ అదే విశ్వనాథ్

నార్నూర్: విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభతో శభాష్ అనిపించుకుంటున్నారు మండలంలోని జామ్‌డా సైన్స్ మోడల్ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులు. అటు చదువులో రాణిస్తూ.. ఇటు నచ్చిన క్రీడాంశంలో పతకాలు సాధిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, వ్యవసాయ కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చినా.. బహుముఖ ప్రతిభ చాటేందుకు కఠోర సాధన చేస్తున్నారు. క్రీడాప్రతిభను గుర్తించిన హెచ్ఎం చౌహాన్ నెహ్రూ, పీడీ అదే విశ్వనాథ్‌లు విద్యార్థినులను ప్రోత్సహిస్తున్నారు. తాజాగా జరిగిన ఏడు సొసైటీల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో, భద్రాచలంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో సత్తా చాటారు.

క్రీడలంటే ఇష్టం



మాది బాబేఝరి గ్రామం. జామ్‌డా సైన్స్ మోడల్ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. క్రీడలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పట్టుదల ఉంది. జిల్లా, రాష్ట్ర స్థాయి కుస్తీ (రెజ్లింగ్) జరిగిన క్రీడాపోటీల్లో పాల్గొన్నా. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉంటుందని నిరంతరం సాధన చేస్తున్నాను. – ఎం త్రిష, విద్యార్థిని

పోలీసు కొలువే లక్ష్యం



మాది ఖాతీగూడ గ్రామం. జామ్‌డా సైన్స్ మోడల్ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. క్రీడా పోటీలంటే చిన్ననాటి నుంచే ఆసక్తి ఉంది. ఇటీవల జరిగిన కుస్తీ (రెజ్లింగ్) పోటీల్లో పతకాలు సాధించాను. పోలీసు కొలువే తన లక్ష్యం. అప్పటి వరకు అథ్లెటిక్స్ రాణించేలా నిరంతరం సాధన చేస్తున్నా. – దైవశాల, విద్యార్థిని

పీడీ ప్రోత్సాహంతో..



నేను కొడప అనిత. జామ్రా సైన్స్ మోడల్ ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి క్రీడలు అంటే ఇష్టం. పీడీ విశ్వనాథ్ ప్రోత్సాహంతో చెస్‌పోటీలో పాల్గొన్నా. ఉట్నూర్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో రాణించడం సంతోషంగా ఉంది. – కొడప అనిత, విద్యార్థిని

అథ్లెటిక్స్‌లో రాణిస్తా



నేను సీడం అంజలి. జామ్‌డా సైన్స్ మోడల్ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నాను. హెచ్ఎం, పీడీల ప్రోత్సాహంతో జిల్లా రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణిస్తున్నాను. 1600, 800 రన్నింగ్ పోటీలో పాల్గొన్నాను. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాను. – అంజలి, విద్యార్థిని

ప్రోత్సహిస్తున్నాం



ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు ముఖ్యం. క్రీడల్లో వారిని ప్రోత్సహిస్తున్నాం. మారుమూల గిరిజన గ్రామాలను వచ్చిన విద్యార్థుల్లో జిల్లా, రాష్ట్ర జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు. – చౌహాన్ నెహ్రూ, హెచ్ఎం

పతకాలు సాధించేలా..



ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఆటల్లో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించేలా సాధన చేస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించేలా వారిని తీర్చిదిద్దుతున్నాం. – అదే విశ్వనాథ్, పీడీ

కష్టపడేవారికి తగిన గుర్తింపు

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇసాక్



నాయకులతో చర్చిస్తున్న ఇసాక్ షేరూ

కైలాస్‌నగర్: యువతకు కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశాలు ఇస్తుందని, కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇసాక్ షేరూ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో యూత్ కాంగ్రెస్ పరిస్థితులను నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత, సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, నాయకులు నాహిద్, రూపేష్‌రెడ్డి, మోసిన్ పటేల్, అర్బాత్ తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర వైఫల్యాలపై చార్జిషీటు ప్రకటిద్దాం'



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

ఎదులాపురం: అధికారంలోకి వచ్చి పదేళ్లు కావస్తున్నా కార్మికులు, కర్షకులు, ప్రజలకు ఉపయోగపడేలా ఏ ఒక్క పని చేపట్టని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీటు ప్రకటిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ అన్నారు. ఈనెల 16న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ రంగసంస్థలను కార్పొరేట్లకు, ప్రైవేట్ శక్తులకు అప్పనంగా విక్రయిస్తోందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే యత్నాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి కార్మికులు, రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి దత్తాత్రి, స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగన్న, ఆర్.సురేందర్, నగేశ్ పాల్గొన్నారు.

బాల్కసుమన్‌పై చర్య తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, మండల అధ్యక్షుడు ఖయ్యూం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్బాల్ డిమాండ్ చేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సంక్షిప్తంగా

కోవ లక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు

ఉట్నూర్‌రూరల్: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి జన్మదినం సందర్భంగా ఎంపీపీ జైవంత్‌రావు, దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

ప్రజాసేవ చేసిన వారికి గుర్తింపు

నేరడిగొండ: ప్రజాసేవ చేసిన వారికి గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ నాయకుడు ఆడే గజేందర్ పేర్కొన్నారు. తేజాపూర్ సర్పంచ్‌గా అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి గ్రామానికి ఎంతగానో సేవ చేశారని కొనియాడారు. మండల కేంద్రంలోని ఆడే గజేందర్ నివాసంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రఫుల్‌చందర్ రెడ్డిని మంగళవారం సన్మానించారు. పార్టీ మండల కన్వీనర్ ఆడె వసంత్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం

గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ కాలం పూర్తి కావడం పట్ల మండలంలోని తేజాపూర్ సర్పంచ్ ప్రఫుల్‌చందర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులను వీడీసీ ఆధ్వర్యంలో సన్మానించారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో మంగళవారం ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు. హన్మాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధానవీధుల గుండా వార్‌కరీ సంప్రదాయ భజనలతో నగర సంకీర్తన చేశారు. మాజీ సర్పంచ్ అడవ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల పోషకాహారం తీసుకోవాలి

ఇచ్చోడ: గర్భిణులు పోషకాహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా నెలనెలకు వైద్యపరీక్షలు చేసుకోవాలని ఇచ్చోడ పీహెచ్‌సీ వైద్యాధికారి సాగర్ అన్నారు. పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు ప్రతీనెల వైద్య పరీక్షలు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్ఎస్ రాజుబాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

ఉట్నూర్‌రూరల్: విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని గురుకులాల ప్రత్యేక అధికారి ఏకాంబరం అన్నారు. మంగళవారం స్థానిక కేబీ ప్రాంగణంలోని గురుకుల బాలికల జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అధ్యాపకులు పిల్లలకు అర్థమయ్యేరీతిలో విద్య బోధించాలన్నారు. ప్రిన్సిపాల్ సుమలత, అధ్యాపకులు పుణ్యావంతి, అశోక్ ఉన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన నాయకులు

తలమడుగు: ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుడిహత్నూర్ జెడ్పీటీసీ పతంగి బ్రహ్మానంద్‌ని మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కిరణ్, గణేశ్, రాములు, మోహన్, అశోక్, నగేశ్, రాకేశ్, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు శబరిమాత ఆలయ వార్షికోత్సవం

ఇచ్చోడ: మండలంలోని కోకస్‌మన్నూర్‌లో బుధవారం శబరిమాత ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బలరాం జాదవ్ జన్మదిన వేడుకలు

నేరడిగొండ: తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సూర్యగార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, అభిమానులు ఆయనతో కేక్ కట్ చేయించారు. అనంతరం వంద మంది యువకులు రక్తదానం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

బోథ్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి గాను 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉమేశ్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 7న ప్రవేశపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

'అభివృద్ధి, దార్శనికతకు చిరునామా బీజేపీ'

గుడిహత్నూర్: అభివృద్ధి, దార్శనికతకు బీజేపీ చిరునామాగా నిలుస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. స్థానిక శివ కల్యాణ మండపంలో బోథ్ అసెంబ్లీలోని ఐదు మండలాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పతంగే బ్రహ్మానంద్ మాట్లాడారు. బీజేపీ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. సమావేశంలో కార్యక్రమ జిల్లా కన్వీనర్ క్రాంతి కుమార్, జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఎంపీపీ భరత్, పార్లమెంట్ కోకన్వీనర్ మయూర్ చంద్ర, నాయకులు బోయర్ విజయ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ భీం రెడ్డి, మాధవ్‌రావ్, జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, సిరికొండ, గాదిగూడ, బజార్‌హత్నూర్ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జీసీడీఓ మెస్రం ఛాయ



విద్యార్థుల నైట్ స్టడీ తీరును పరిశీలిస్తున్న జీసీడీఓ

నేరడిగొండ: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని జీసీడీఓ మెస్రం ఛాయ అన్నారు. మండలంలోని లఖంపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలను మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైట్ స్టడీ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులతో పాటు స్లిప్ టెస్ట్ నిర్వహణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయుడు అశోక్ ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



శరత్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బేల: సదల్‌పూర్ బైరందేవ్, మహాదేవ్ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని పాయల్ ఫౌండేషన్ చైర్మన్ పాయల్ శరత్ పేర్కొన్నారు. మండలంలోని సదల్‌పూర్ గ్రామ శివారులోని బైరందేవ్, మహాదేవ్ ఆలయాల ప్రాంగణంలో కొనసాగుతున్న జంగీ జాతరలో మంగళవారం ఆదివాసీ దర్బార్ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల పునర్ నిర్మాణం, ఇతరత్ర సౌకర్యాల కల్పన కోసం ఎమ్మెల్యే పాయల్ శంకర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొరంగే శ్యాంరావు, ప్రధాన కార్యదర్శి సిడాం కుషాల్‌రావు, ఎంపీటీసీ కొడపే అరుణ్, నాయకులు పెందుర్ రాందాస్, ఆడ శంకర్, కొరంగే జంగ్‌షా, దత్తా నిక్కమ్, శాత్రే మురళీధర్, రామెల్లి మోరేశ్వర్, సోనేరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ సమ్మె జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

తాంసి: ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నన్న కోరారు. భీంపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలతో కలిసి మంగళవారం సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నన్న మాట్లాడుతూ సమ్మెలో కార్మికులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొనాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ, గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు ఇంద్రజ్, మధ్యాహ్న భోజన కార్మికులు తుల సీబాయ్, అంగన్‌వాడీలు సుజాత, ప్రియ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి వరం లాంటిది



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

ఇంద్రవెల్లి: పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటిదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 42 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి అందిస్తున్న చెక్కుతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తులం బంగారం ఇవ్వనుందని తెలిపారు. ఎంపీపీ శోభాబాయి, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అంజద్ ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ఇంద్రవెల్లి: నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు అన్నారు. మండలకేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో మండల కార్యకర్తలతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో నాయకులు పిల్ల చేష్టలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం రూ.25 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలతోపాటు మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. మహ్మద్ మసుద్, నాగోరావ్, సోమసే వెంకట్‌రావ్, వాగ్మారే ఉత్తం, జహిర్, జితేందర్ పాల్గొన్నారు.

గల్లీ గల్లీ తిరుగుతూ..సమస్యలు తెలుసుకుంటూ..

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు.. గల్లీగల్లీ తిరుగుతూ కాలనీవాసుల సమస్యలు తెలుసుకుంటున్నారు. మండల కేంద్రంలోని సాయిరాం కాలనీలో మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ చేశారు. కాలనీ వాసులతో మాట్లాడారు. వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్నారం మండలం రోటిగూడకు చెందిన ఉప్పుల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు రూ.4 లక్షల సీఎం ఆర్ఎఫ్ ఎల్వోసీని అందజేశారు.

కల్యాణలక్ష్మితో పేదలకు మేలు

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి: మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకంతో పేదలకు మేలు జరుగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. భీంపూర్ మండల కేంద్రంలో రైతువేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో 53 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో రూ. 3 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీంపూర్ మండల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నిపాని గ్రామ మాజీ సర్పంచ్ ఎస్.కె.ఖాశీం ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, భీంపూర్ తహసీల్దార్ హరిదాస్, పంచాయతీరాజ్ డీఈ శివరాం రాథోడ్, ఆర్ఐ అశోక్, వైస్ ఎంపీపీ లస్మన్న, పార్టీ కన్వీనర్ నాగయ్య, నాయకులు అనిల్, సంతోష్, లింబాజీ, రవీందర్ పాల్గొన్నారు.

తలమడుగు: పార్టీలకతీతంగా గ్రామాల్లో అభివృద్ధి జరగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 53 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ గణేశ్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణ లక్ష్మి రాజేశ్వర్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో రమాకాంత్, కన్వీనర్ వెంకటేశ్, ఎంపీటీసీ చంటి, మాజీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.